ఉత్తమ విద్యార్థులను అన్ని విధాలా ఆదుకుంటాం

విద్యార్థికి నగదు, ప్రోత్సాహక సర్టిఫికెట్ అందజేస్తున్న మాజీ ఎంపీపీ శ్రీధర్

చేర్యాల, సెప్టెంబర్ 9 : మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ఉత్తమ విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకుంటామని సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ తెలిపారు. సోమవారం పట్టణంలో మున్నూరు కాపు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటర్‌లో 95శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు, ప్రోత్సాహక సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్‌తో పాటు పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల బాలికల సంరక్షణే చైల్డ్ వెల్ఫేర్ సంస్థ ధ్యేయం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న లక్ష్మణ్

మిరుదొడ్డి, సెప్టెంబర్ 9 : బాల బాలికల సంరక్షణే ధ్యేయంగా చైల్డ్ వెల్ఫేర్ సంస్థ పని చేస్తుందని ఆ సంస్థ జిల్లా విభాగం అధికారి ల క్ష్మణ్ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మో డల్ పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యా డ్ టచ్, సెల్ఫ్ అవేర్‌నెస్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అనాథ పిల్లలు, స్కూల్ డ్రాప్ అవుట్ బాల కార్మికులను పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం భారతి దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

13నుంచి విరాళాల సేకరణ

సమావేశంలో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు

హుస్నాబాద్ టౌన్, సెప్టెంబర్ 9: వరద బాధితుల సహాయార్థం ఈ నెల 13 నుంచి విరాళాలు సేకరించాలని నిర్ణయించినట్లు జన జాగృతి కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముక్కెర సంపత్ తెలిపారు. స్థానిక పెద్దమ్మ ఆలయంలో సోమవారం కవులు, కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుంచి విరాళాలు, బియ్యం, దుస్తులను సేకరించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో వివిధ సంస్థలకు చెందిన పోలోజు రాజుకుమార్, తిప్పర్తి శ్రీనివాస్, కళ్లెం లక్ష్మణ్, తాడూరి సురేశ్, గడిపె చిన్నబాలు, బోనగిరి శ్రీకాంత్, పొన్నాల అశోక్, దేవునూరి అశోక్ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 9: ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లికి చెందిన గొర్ల పెద్ద బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మాజీ సర్పంచ్ ఎడవెల్లి చంద్రారెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపేందర్, సంపత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ.. ఆదర్శమూర్తి

■ ఘనంగా జయంతి ■ నివాళులర్పించిన నాయకులు, అధికారులు

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని జిల్లాలో ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మొక్కలు నాటి పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాళోజీ జీవితంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ కోసం చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు. కార్యక్రమాల్లో అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొనారు. - న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 9

గజ్వేల్ : మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చైర్మన్ రాజమౌళి

కొండపాక : మొక్క నాటుతున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

హుస్నాబాద్‌రూరల్: సాంఘిక సంక్షేమ గురుకులంలో..

హుస్నాబాద్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షపతి

మద్దూరు(ధూళిమిట్ట): కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

మిరుదొడ్డి: ప్రాథమిక పాఠశాలలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రేపు మాలల దీక్షలు

మాట్లాడుతున్న నాయకులు

సిద్దిపేట, సెప్టెంబర్ 9 : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ కలిస్తే నిలుస్తాం–నిలిస్తే గెలుస్తామనే నినాదంతో ఈనెల 11న సిద్దిపేట పట్టణంలో మాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్లు, బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ముస్తాబాద్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ దీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్లు, బాధ్యులు మద్దెల నరసింహ, ర్యాకం శ్రీరాములు, గుడిమల్ల సత్తయ్య,కోదాది శ్రీనివాస్.జంజీరపు ఎల్లం, ఎలుక దేవయ్య, రవీందర్, శ్రీనివాస్, కిశోర్, కటికం రవి, పరందాములు, భిక్షపతి, రూపేశ్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 9 : సిద్దిపేటలో ఈ నెల 11న నిర్వహించే మాలల దీక్షను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేటలో హిర్వ హించే మాల దీక్షకు జిల్లాలోని మాల మహానాడు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి

బాధితులకు ఆర్థిక సహాయం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణరావుపేట, సెప్టెంబర్ 9 : గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 15 గొర్రెల మృతి చెందాయి. 10 గొర్రెలు గాయపడ్డాయి. ఈ ఘటన మండల పరిధిలోని జక్కాపూర్‌లో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన గొర్ల పెంపకం దారులు గుండెల్లి ఎల్లయ్య, గుండెల్లి కొమురయ్య రోజు మాదిరిగానే ఆదివారం రాత్రి సామూహిక షెడ్డుకు గొర్రెలను తరలించారు. ఉదయం చూస్తే ఎల్లయ్యకు చెందిన 9 గొర్రెలు, కొమురయ్యకు చెందిన 6 గొర్రెలు మృతి చెందాయి. మరో 10 గొర్రెలు గాయపడ్డాయి. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హరీశ్‌రావు సూచనతో ఘటనా స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించి బాధితులకు చెరో రూ.5 వేల చొప్పున రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, మాజీ ఎంపీపీ బాలకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సంతోశ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు పరశురాములు, ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ భాను, బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, బాల్‌రెడ్డి, ప్రేమ్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న చేర్యాల సీఐ శ్రీను

మద్దూరు (ధూళిమిట్ట), సెప్టెంబర్ 9 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. సోమవారం మద్దూరు మండలంలోని లద్నూర్ హైస్కూల్‌లో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీపీ అనురాధ ఆదేశాల మేరకు సామాజిక రుగ్మతలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణవేణి, పోలీస్ సిబ్బంది, షీటీం సభ్యులు ఉన్నారు.

అభయ యాప్‌తో మహిళలకు భద్రత

మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ మురళీ

గజ్వేల్, సెప్టెంబర్ 9 : ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన అభయ యాప్ ప్రత్యేకతపై ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో సోమవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సీఐ మురళీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ఆటోకు తప్పకుండా ఇన్సూరెన్స్‌ను కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై వెంకట్రామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల ముసుగులో బెదిరిస్తే సహించం

మాట్లాడుతున్న జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగాచారి

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 9 : జర్నలిస్టు వృత్తిని దైవంగా భావించి నిబద్ధతతో పని చేస్తున్న నిజమైన జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని టీయూడబ్ల్యూజే ఐజేయూ సిద్దిపేట శాఖ జిల్లా అధ్యక్షుడు రంగాచారి హెచ్చరించారు. ఇటీవల జర్నలిజంలో దుష్ప్రచారాలు చోటు చేసుకున్న నేపథ్యంలో సోమవారం జర్నలిస్టులతో కలిసి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలో కొందరు వ్యక్తులు, సంస్థలు జర్నలిజం ముసుగులో బెదిరింపులకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు రఘునందన్, దుర్గారెడ్డి, రాజు, పాండు, సంజీవ రెడ్డి, శ్రీరామ్, మజ్జు, పరమేశ్వర్, సాజిద్, శ్రీనివాస్, ఎల్లోహార్, రామ్‌రెడ్డి, భాస్కర్, గిరి, మురళీ, అంజీ, ఇంద్రశేఖర్, సాయి, రాజబాబు, సతీశ్, నగేశ్, ఎల్లయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటల పరిశీలన

గొలకలపల్లిలో దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలిస్తున్న డీఏవో రాధిక

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 9: మండల పరిధిలోని గొల్లపల్లిలో అధిక వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటలను సోమవారం జిల్లా వ్యవసాయ అధికారిణి రాధిక మండల వ్యవసాయ అధికారి వసంతరావుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాలతో పత్తి పంటకు తెగుళ్లు సోకే ప్రమాదం ఉందని, వీటి నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆమె జగదేవ్‌పూర్ మునిగడప గ్రామాల్లోని పలు ఎరువుల దుకాణాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఏఈవో ఖలీల్ ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా...

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్సెస్సీ స్నేహితులు

అక్కన్నపేట, సెప్టెంబర్ 9: మండల కేంద్రానికి చెందిన ఐలేనేని శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. సోమవారం 2003–04 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.14వేలు, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు కలిసి రూ.12 వేలు, 25 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో స్నేహితులు, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు రాజు, యాదగిరి, బాబురావు, రమేశ్, తిరుపతి, బాలజీ, సదయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభవన్‌లో ప్రజావాణి వాయిదా

కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబరు 9: కేంద్ర ఆర్థిక సంఘంతో ఈ నెల 16న ముఖ్యమైన సమావేశాలు నిర్వహిస్తున్న దృష్ట్యా ఆరోజు హైదరాబాద్‌లోని బేగంపేటలో ఉన్న మహాత్మా జ్యోతి బాపులే ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు కలెక్టర్ మనుచౌదరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్జీదారులు గమనించాలని కోరారు.

మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

చేర్యాల, సెప్టెంబర్ 9 : మండలంలోని చుంచనకోట నుంచి వీరన్నపేట వరకు మూడు కిలోమీటర్ల మట్టి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పండుగ యాదగిరి, బింగి వెంకటయ్య, బింగి మహేశ్, బోయిన మల్లేశం పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

చేర్యాల, సెప్టెంబర్ 9 : మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లికి చెందిన సీపీఎం నాయకుడు కత్తుల నరసింహారెడ్డి సతీమణి బాలవ్వ అనారోగ్యంతో అదివారం మృతి చెందింది. సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు కొంగరి వెంకట్‌మావో, బోయని మల్లేశం, గొర్రె శ్రీనివాస్, దర్శనం రమేశ్, పానుగంటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌తండాలో వర్షాలకు కూలిన ఇల్లు

రెడ్యానాయక్‌తండాలో కూలిపోయిన ఇంటిని చూపుతున్న బాధితురాలు

మద్దూరు (ధూళిమిట్ట), సెప్టెంబర్ 9: ధూళిమిట్ట మండలంలోని రెడ్యానాయక్‌తండాలో ఇటీవల కురిసిన వర్షాలకు ధరావత్ బూలీ అనే మహిళకు చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. దీంతో కూలిన ఇంటి పక్కనే తాత్కాలికంగా గుడారం వేసుకొని తలదాచుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకుడు ధరావత్ సురేశ్‌నాయక్ మాట్లాడుతూ.. ఇండ్లు కూలిపోయి నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

దెబ్బతిన్న ఇండ్ల పరిశీలన

హుస్నాబాద్‌రూరల్, సెప్టెంబర్ 9: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురుస్తున్న వర్షాలతో దెబ్బతిన్న పాత ఇండ్లను సోమవారం తహసీల్దార్ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ముసురు వర్షాలు కురుస్తుండడంతో పలు గ్రామాల్లో పాక్షికంగా 26 ఇండ్లు దెబ్బతిన్నట్లు చెప్పారు. దెబ్బతిన్న ఇండ్ల నివేదికను ప్రభుత్వానికి పంపి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుటామని తెలిపారు.

12న గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

చేర్యాల, సెప్టెంబర్ 5 : జిల్లా కేంద్రంలోని మిట్టపల్లి గురుకులంలో ఈ నెల 12న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు డీజీవో, చేర్యాల గురుకులం ప్రిన్సిపాల్ అశోక్‌బాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలబాలికల పాఠశాలల్లో 5 నుంచి 9వ తరగతిలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గురుకులంలో ప్రవేశం కోసం నిర్వహించిన కామన్ ఎంట్రెన్ టెస్టులో ఉత్తీర్ణత సాధించి అడ్మిషన్ పొందని వారు, పరీక్షకు హాజరైన వారితో పాటు హాజరు కాని వారు, అర్బన్, సెమి అర్బన్, దివ్యాంగులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులన్నారు. విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో ఉదయం 10గంటలకు నిర్వహించే ఈ ప్రక్రియకు హాజరు కావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 9 : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సహాయ వంట మనిషి పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఎస్‌వో స్వర్ణలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 10 నుంచి 13వ రకు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

పోషణ మాసోత్సవం

బెజ్జంకి, సెప్టెంబర్ 9: మండలంలోని చీలాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరాణి, టీచర్లు భాగ్యమ్మ, సుజాత, ఆశ వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తొలితరం సఫాయి కార్మికుడి మృతి

అక్కన్నపేట, సెప్టెంబర్ 9 : మండల కేంద్రానికి చెందిన తొలితరం సఫాయి కార్మికుడు మంద కొమురయ్య (89) సోమవారం మృతి చెందాడు. ఆయన మృతి పట్ల గ్రామ మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ పెసరు సాంబరాజు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మృత దేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు చింతల మల్లారెడ్డి, గంగారపు అనిల్, చిట్యాల కొమురయ్య, సాయిలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంట రుణమాఫీ పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్

మాజీ ఎంపీపీ లింగాల నిర్మల

బెజ్జంకి, సెప్టెంబర్ 9: పంట రుణమాఫీ పేరుతో రైతులను కాంగ్రెస్ మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ లింగాల నిర్మల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల బతుకులు మారుతాయని ప్రగల్భాలు పలికారు. మోస పూరిత ప్రకటనలతో అధికారంలోకి వచ్చా క రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ప్రభు త్వం ఇప్పటికైనా ఎలాంటి షరతులు లేకుండా భూమి కలిగిన రైతుల రుణమాఫీ చేసి ఆదుకోవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 9 : ధూళిమిట్ట, బెక్కల్, బైరాన్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పరిధిలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ధూళిమిట్ట విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ధూళిమిట్ట 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలిగించేందుకు త్రీఫేజ్, సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

గణనాథుడికి మహా అన్నపూజ

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 9: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ రూపాల్లో గణనాథుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. స్థానిక దాసాంజనేయస్వామి ఆలయంలో సోమవారం మహా అన్నపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పలు మండపాల్లో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్నతోపాటు పలువురు ఉన్నారు.

కుంకుమార్చనలు

కొండపాక(కుకునూర్‌పల్లి), సెప్టెంబర్ 9: కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో నందకిషోర్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

ప్రమాద బీమా చెక్కును అందచేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 9 : బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కుకునూర్‌పల్లె మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మాసపాక స్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పార్టీ తరపున వచ్చిన ప్రమాద బీమా చెక్కును స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవి రవీందర్, చిన్నకిష్టాపూర్ మాజీ సర్పంచ్ కనకయ్య, కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ లక్ష్మణ్‌రాజ్, రాజిరెడ్డి ఉన్నారు.

నిషేధిత జాబితా నుంచి తొలిగించాలి

అక్కన్నపేట: కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎంపీపీ, తదితరులు

అక్కన్నపేట, సెప్టెంబర్ 9: మండలంలోని కపూర్‌నాయక్‌తండా, నందారం క్రాస్ రోడ్డుకు చెందిన రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలిగించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ మనుచౌదరికి మాజీ ఎంపీపీ మాలోత్ లక్ష్మీ, మాజీ జడ్పీటీసీ మాలోత్ బీలునాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో మోఖాపై ఉండి పట్టా భూములను సాగు చేసుకుంటున్న సుమారు వందమంది రైతుల భూములు ధరణి నిషేధిత జాబితాలో తప్పుగా నమోదు అయ్యాయన్నారు. నేటికీ రైతులు ఆ భూముల్లో సాగు చేసుకుంటున్నారని వివరించారు. అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను అందజేశారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. తహసీల్దార్, ఆర్డీవో ద్వారా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామన్నారని తెలిపారు.

ఆలయ భూముల అన్యాక్రాంతంపై

మద్దూరు (ధూళిమిట్ట), సెప్టెంబర్ 9: ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి ఆలయ భూముల అన్యాక్రాంతంపై ఆలయ చైర్మన్ మల్లేశం ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూపరిహార చెక్కులు ఇవ్వాలి

బెజ్జంకి, సెప్టెంబర్ 9: మండలంలోని దాచారం రెవెన్యూ శివారులోని సర్వే నం 124 లో ప్రభుత్వం సేకరించిన భూమిలో తమ భూమి కోల్పోయామని, చెక్కులు ఇవ్వాలని గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. భూ సేకరణలో కొద్ది మందికే అధికారులు చెక్కులు ఇచ్చారని, చాలా మందికి చెక్కులు రాక అవస్థలు పడుతున్నామని, అధికారులు న్యాయం చేయాలని కోరారు.

నీరు నిల్వకుండా చూసుకోవాలి

సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్

సిద్దిపేట, సెప్టెంబర్ 9 : వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో మురుగు కాల్వల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని 28వ వార్డులో కౌన్సిలర్ మల్లి కార్జున్‌తో కలిసి పర్యటించారు. మురుగు కాల్వల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, మట్టిని తొలిగించాలన్నారు. అనంతరం రైతు బజార్‌ను సందర్శించి మార్కెట్‌లో ఉండే బయో గ్యాస్ ప్లాంట్‌ను మళ్లీ వినియోగంలోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సామాజిక తనిఖీ

రైతు వేదికలో కొనసాగుతున్న సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

అక్కన్నపేట, సెప్టెంబర్ 9: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2